ఆంధ్ర ప్రదేశ్
మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాలలో
విజ్ఞాన్ పత్రికకు
విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 99517 75293

VIGNAN PATRIKA

APTEL/2024/89102

# విజ్ఞాన్ పత్రిక

తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 99 | చీఫ్ ఎడిటర్.. కలికి ఉదయ్ కుమార్ రెడ్డి, | పేజిలు : 08, వెల రూ. 1/- | ఆదివారం - 10 - మే - 2026

## ఘోర రోడ్డు ప్రమాదం.. 16 మంది సజీవ దహనం..

● ఇండోనేషియాలో ఘోర రోడ్డు ప్రమాదంచోటుచేసుకుంది.



● ఓ ప్యాసింజర్ బస్సు, ఆయిల్ ట్యాంకర్ ట్రక్ ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో భారీ ఎత్తున మంటలు చెలరేగడంతో 16 మంది సజీవదహనమయ్యారు.

ఇండోనేషియాలో ఘోర రోడ్డు ప్రమాదంచోటుచేసుకుంది. ఓ ప్యాసింజర్ బస్సు, ఆయిల్ ట్యాంకర్ ట్రక్ ఢీకొన్నాయి. మిగతా 2లో

## "ఒప్పందానికి రండి.. లేదంటే బాంబుల వర్షమే"

● అమెరికా చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' ముగియాలంటే ఇరాన్ తమతో ఒప్పందం కుదుర్చుకోవాలని డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు.

● ఈ మేరకు ఆయన 'ట్రూత్ సోషల్' వేదికగా ఘాటు పోస్ట్ పెట్టారు.



అమెరికా చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' ముగియాలంటే ఇరాన్ తమతో ఒప్పందం కుదుర్చుకోవాలని డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. మిగతా 2లో

## బ్రిటీష్ పాలకులను ఎదురించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు



- రవీంద్రనాథ్ ఠాగూర్‌కు వైఎస్ జగన్ నివాళి
- అల్లూరి సీతారామరాజుకు వైఎస్ జగన్ నివాళి
- విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజుకు వైఎస్ జగన్ నివాళులు అర్పించారు.
- మహాకవి రవీంద్రనాథ్ ఠాగూర్‌కు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు.
- "దేశ స్వాతంత్ర్య పోరాటంలో జన గణ మనతో జాతీయ స్ఫూర్తిని రగిలించిన విశ్వకవి, భారత దేశం నుంచి నోబెల్ బహుమతిని అందుకున్న తొలి వ్యక్తి రవీంద్రనాథ్ ఠాగూర్.

మహాకవి రవీంద్రనాథ్ ఠాగూర్‌కు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. "దేశ స్వాతంత్ర్య పోరాటంలో జన గణ మనతో జాతీయ స్ఫూర్తిని మిగతా 2లో

## బెంచ్ మార్క్ సెట్ చేసేలా ఏపీ అభివృద్ధి చెందాలి

- ★ సంక్షేమం, అభివృద్ధి, సంపద సృష్టే ప్రభుత్వ విధానమని ప్రకటించిన సీఎం
- ★ రాష్ట్ర అభివృద్ధిలో దేశానికి బెంచ్‌మార్క్‌గా నిలవాలని కలెక్టర్లకు దిశానిర్దేశం
- ★ ఫైళ్లు కదలడం కాదు, ఫలితాలు కదలాలంటూ పాలనలో వేగంపై స్పష్టత
- ★ గత ప్రభుత్వం నుంచి రూ.9.74 లక్షల కోట్ల అప్పులు వారసత్వంగా వచ్చాయని వెల్లడి
- ★ రూ.23 లక్షల కోట్ల ఒప్పందాలతో ఏపీకి గూగుల్, రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి దిగ్గజ సంస్థలు
- ★ గత పాలకుల నుంచి రూ. 9.74 లక్షల కోట్ల అప్పులు ప్రభుత్వానికి సంక్రమించాయి.
- ★ 94 కేంద్ర పథకాల నుంచి రూ.10 వేల కోట్లను గత ప్రభుత్వం డైవర్ట్ చేసింది.
- ★ రూ.1.30 లక్షల కోట్ల చెల్లించాల్సిన బిల్లులు కూడా గత పాలకులు మనపై రుద్దారు.
- ★ గతంలో డెలివరీ లీకేజిలు ఎక్కువగా ఉండేవి... ఇప్పుడు డీబీటీ ద్వారా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి నిధులు వెళ్తున్నాయి.

**పరిపాలనలో మరింత సమర్థతే లక్ష్యం..**

**ఏపీ కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు**

**ప్రజా ప్రతినిధులు-అధికారుల కలయికే ప్రభుత్వం.**

**ప్రజాస్వామ్యంలో సంక్షేమం ప్రభుత్వాల బాధ్యత.**




రెండేళ్ల క్రితం రాష్ట్రం గురించి ఏం మాట్లాడారు... ఇప్పుడు ఏం మాట్లాడుకుంటున్నారు అనే దానికి ఈ అవార్డు ఉదాహరణ. మంత్రులు, సీఎస్ మొదలుకుని... గ్రామ స్థాయి అధికారి వరకు పని చేయడం వల్లే ఈ అవార్డు దక్కింది.ప్రజల సంతృప్తి స్థాయిని కొలమానంగా పెట్టుకుని పాలన అందిస్తున్నాం .ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతి సచివాలయంలో జరిగే కలెక్టర్ల సదస్సు మిగతా 2లో

## నిడదవోలుకు ఆధ్యాత్మిక శోభ.. ఆలయాల అభివృద్ధికి భారీ ఊతం

నిడదవోలు నియోజకవర్గంలో ఆధ్యాత్మిక అభివృద్ధికి కొత్త ఊపు వచ్చింది. ఈ ప్రాంతంలోని పుణ్యక్షేత్రాలు, దేవాలయాల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది.
ఈ క్రమంలో మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక చొరవతో పలు ఆలయాల అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు లభించాయి.
దీంతో నియోజకవర్గంలోని భక్తులకు మెరుగైన ఆధ్యాత్మిక వాతావరణం, ఆలయాల్లో మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.



నిడదవోలు నియోజకవర్గంలో ఆధ్యాత్మిక అభివృద్ధికి కొత్త ఊపు వచ్చింది. ఈ ప్రాంతంలోని పుణ్యక్షేత్రాలు, దేవాలయాల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలో మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక చొరవతో పలు ఆలయాల అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు లభించాయి. దీంతో నియోజకవర్గంలోని భక్తులకు మెరుగైన ఆధ్యాత్మిక వాతావరణం, మిగతా 2లో

## విజయ్‌ని సీఎం కాకుండా అడ్డుకోవడం అంటే ప్రజా తీర్పుని అగౌరవ పర్చడమే



- తమిళనాడులో అతిపెద్ద పార్టీగా నిలిచిన విజయ్ టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించని గవర్నర్
- గవర్నర్ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన నటుడు, ఎంపీ కమల్ హాసన్
- ప్రజా తీర్పును గౌరవించకపోవడం రాష్ట్రానికి జరిగిన అవమానమని వ్యాఖ్య

తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం నెలకొన్న రాజకీయ మిగతా 2లో

## కూటమి పాలనలో 'అన్నదాత' విలవిల.

**పుష్కర ఏర్పాట్లలో అడుగడుగునా నిర్లక్ష్యం**

● రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో అన్నదాతను నిలువునా ముంచేసిందని, ఎన్నికల ముందు ఇచ్చిన పెట్టుబడి సాయం హామీని తుంగలో తొక్కి ప్రతి రైతుకు రూ.52 వేల చొప్పున బాకీ పడిందని మాజీ ఎంపీ మార్గాని భరత్ ధ్వజమెత్తారు.

● చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను నట్టేట ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో అన్నదాతను నిలువునా ముంచేసిందని, ఎన్నికల ముందు ఇచ్చిన పెట్టుబడి సాయం హామీని తుంగలో తొక్కి ప్రతి రైతుకు రూ.52 వేల చొప్పున బాకీ పడిందని మాజీ ఎంపీ మార్గాని భరత్ ధ్వజమెత్తారు. రాజమండ్రి లోని పార్టీ కార్యాలయంలో జరిగిన మిగతా 2లో

## అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటా

**పిఠాపురంలో కమిటీ వేయమని నేనే అడిగా**

- ● పిఠాపురం టీడీపీ ఇంఛార్జ్ బాధ్యతల నుంచి మాజీ ఎమ్మెల్యే వర్మ తొలగింపు
- ● నియోజకవర్గ పార్టీ వ్యవహారాల కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు అధిష్ఠానం కసరత్తు
- ● మీడియా సమావేశంలో భావోద్వేగానికి లోనై కన్నీటి పర్యంతమైన వర్మ
- ● కూటమిలో ఇబ్బందులు రాకుండా తానే కమిటీని కోరానని వర్మ వెల్లడి



పిఠాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో చోటుచేసుకుంటున్న తాజా రాజకీయ పరిణామాలు ఉత్కంఠ రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తన నియోజకవర్గ మిగతా 2లో

## భూ వివాదాల్లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తాం



- ❖ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును సాధించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి అనగాని సత్యప్రసాద్ అభినందనలు తెలియజేశారు.
- ❖ సీఎం చంద్రబాబు నేతృత్వంలో జరుగుతున్న 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో మంత్రి ప్రసంగిస్తూ.. రాష్ట్రాన్ని గత పాలకులు విధ్వంసం చేసినా.. పునర్నిర్మించుకుంటున్నామని తెలిపారు.

బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును సాధించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి అనగాని సత్యప్రసాద్ అభినందనలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో మిగతా 2లో

## ఆంధ్ర.. 'కూల్' క్యాపిటల్!

- ➤ 'ఇండియాస్ కూల్ క్యాపిటల్‌గా ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది
- ➤ తొమ్మిది ప్రముఖ ఏసీ తయారీ సంస్థలతో వచ్చే ఏడాదికి దేశంలోనే ఏసీల ఉత్పత్తిలో 60 శాతం రాష్ట్రం నుంచే జరుగుతుంది.
- ➤ 2028 నాటికి ఇది 80 శాతానికి చేరుతుంది. ఇది వృద్ధి మాత్రమే కాదు.. గ్లోబల్ పోటీ సామర్థ్యం.
- ➤ మనందరం కలిస్తే ఇది వంద శాతానికి చేరుతుంది' అని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ అన్నారు.
- ➤ తిరుపతి జిల్లా శ్రీసిటీ పారిశ్రామికవాడలో అమెరికాకు చెందిన ఎయిర్ కండిషనర్ తయారీ దిగ్గజ సంస్థ 'క్యారియర్' ఏసీ తయారీ యూనిట్‌కు ఆ సంస్థ చైర్మన్, సీఈవో డేవిడ్ ఎల్.గిట్లిన్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు.

బుధవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు(ఎస్ఐపీబీ) సమావేశంలో భారీగా పెట్టుబడులకు ఆమోదముద్ర వేసింది. అందులో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు కూడా ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ రూ.2,500 కోట్లతో మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. ఈ క్రమంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏపీకి రాబోతోందంటూ ఇన్‌డైరెక్ట్‌గా ఎక్స్‌లో మంత్రి లోకేశ్ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ నెటిజన్లను ఆకట్టుకుంటోంది.:-మంత్రి లోకేశ్

**శ్రీసిటీ ఉత్పాదక హబ్..**

**'ఏపీకి ఎవరొస్తున్నారో తెలుసా'?.. లోకేశ్ ఆసక్తికర పోస్ట్**



తొమ్మిది ప్రముఖ ఏసీ తయారీ సంస్థలతో వచ్చే ఏడాదికి దేశంలోనే ఏసీల ఉత్పత్తిలో 60 శాతం రాష్ట్రం నుంచే జరుగుతుంది. 2028 నాటికి ఇది 80 శాతానికి చేరుతుంది. ఇది వృద్ధి మాత్రమే కాదు.. గ్లోబల్ పోటీ సామర్థ్యం. మనందరం కలిస్తే ఇది వంద శాతానికి చేరుతుంది' అని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ అన్నారు. తిరుపతి జిల్లా శ్రీసిటీ

'ఇండియాస్ కూల్ క్యాపిటల్‌గా ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు సంపాదించు కుంది. పారిశ్రామికవాడలో అమెరికాకు చెందిన ఎయిర్ కండిషనర్ తయారీ మిగతా 2లో

## చంద్రబాబు చెప్పేవి సొల్లు కబుర్లు



- ▶▶ ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని రైతులు ఆందోళనలు నిర్వహిస్తున్నా ఏపీ సర్కారు పట్టించుకోవడం లేదు.
- ▶▶ చంద్రబాబు వరుసబెట్టి కలెక్టర్‌లతో కాన్ఫరెన్సులు నిర్వహిస్తున్నారని, కాన్ఫరెన్సుల్లో ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప చేతలు శూన్యమని విమర్శించారు.

ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని రైతులు ఆందోళనలు నిర్వహిస్తున్నా మిగతా 2లో

VIGNAN PATRIKA
APTEL/2024/89102
విజ్ఞాన్ పత్రిక
తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)


## ఘోర రోడ్డు ప్రమాదం.. 16 మంది సజీవ దహనం..

ఈ దుర్ఘటనలో భారీ ఎత్తున మంటలు చెలరేగడంతో 16 మంది సజీవదహనమయ్యారు. మధ్యాహ్నం సుమత్రా ఐలాండ్లో ఈ విషాద ఘటన జరిగింది. ఇక వివరాల్లోకి వెళ్తే.. లుబుక్లింగ్గౌ నగరం నుంచి జాంబీకి వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సులో మంటలు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన డ్రైవర్ ప్రమాదాన్ని నివారించే క్రమంలో బస్సును కుడి వైపునకు మళ్లించారు. అదే సమయంలో ఎదురుగా వేగంగా వస్తున్న ఓ ఆయిల్ ట్యాంకర్ ట్రక్ బస్సును ఢీకొంది. దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి.ఈ ప్రమాదంలో 13 మంది ప్రయాణికులు, బస్సు డ్రైవర్, ట్యాంకర్ డ్రైవర్, ఆయన సహాయకుడు సజీవ దహనమయ్యారు. మొత్తం 16 మంది మృతి చెందగా నలుగురు ప్రాణాలతో బయటపడ్డారు. వీళ్లలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య ఇంకా పెరిగే ఛాన్స్ ఉందని స్థానిక విపత్తు నిర్వహణ సంస్థ అధికారి ముగోనో తెలిపారు.ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రమాదం జరిగిన చోట బస్సు, ఆయిల్ ట్యాంకర్ పూర్తిగా కాలిపోయాయి. ఇండోనేషియాలో సరైన భద్రతా ప్రమాణాలు, మౌలిక సదుపాయాల లేకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని అక్కడి స్థానికులు చెబుతున్నారు. గత వారం కూడా జకర్తా సమీపంలో జరిగిన రైలు ప్రమాదంలో 15 మంది మహిళా ప్రయాణికులు మృతి చెందారు.

## "ఒప్పందానికి రండి.. లేదంటే బాంబుల వర్షమే"

ఈ మేరకు ఆయన 'ట్రూత్ సోషల్' వేదికగా ఘాటు పోస్ట్ పెట్టారు.ఒకవేళ ఇరాన్ అంగీకరిస్తే అందరితో పాటు ఆ దేశానికి కూడా హర్మూజ్ జలసంధి గుండా రాకపోకలకు అనుమతి ఇస్తామని తెలిపారు. చర్చలు విఫలమైతే మాత్రం మళ్లీ బాంబు దాడులు మొదలవుతాయని, ఈసారి అవి మునుపటి కంటే అత్యంత భీకరంగా, తీవ్ర స్థాయిలో ఉంటాయని హెచ్చరించారు.యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా, ఇరాన్‌లు ఒక ప్రాథమిక అంగీకారానికి వస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా సంస్థ 'యాక్సియోస్' (సాఇఅశీం) వెల్లడించింది. ఈ ఒప్పందంలో ప్రధానంగా మూడు అంశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అణు కార్యక్రమాలను తాత్కాలికంగా నిషేధించడానికి ఇరాన్ అంగీకరించడం. హర్మూజ్ జలసంధిలో నౌకల రాకపోకలపై ఉన్న ఆంక్షలను అమెరికా తొలగించడం. విదేశాల్లో స్తంభించిపోయిన ఇరాన్ నిధులను విడుదల చేయడానికి అమెరికా సుముఖత వ్యక్తం చేయడం.ఒకవైపు చర్చలు జరుగుతున్నాయని వార్తలు వస్తున్నప్పటికీ, ట్రంప్ మాత్రం యుద్ధం ఇంకా ముగియలేదని సంకేతాలిస్తున్నారు.

## బ్రిటీష్ పాలకులను ఎదురించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు

రగిలించిన విశ్వకవి, భారత దేశం నుంచి నోబెల్ బహుమతిని అందుకున్న తొలి వ్యక్తి రవీంద్రనాథ్ ఠాగూర్. తన సాహిత్యం, మానవతా విలువలతో భారతీయ సంస్కృతిని విశ్వవ్యాప్తం చేసిన మహానుభావుడు ఆయన. నేడు రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా ఆ మహాకవికి నివాళులు" అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజుకు వైఎస్ జగన్ నివాళులు అర్పించారు. గిరిజనుల హక్కులు, వారి ఆత్మగౌరవం కోసం ప్రాణాలొడ్డి, బ్రిటీష్ పాలకులను ఎదురించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. స్వరాజ్య సాధన కోసం ఆ సమరయోధుడు సాగించిన పోరాటాన్ని స్మరించుకుంటూ మన్యం జిల్లాకు ఆయన పేరు పెట్టి గౌరవించుకున్నామని గుర్తుచేశారు. నేడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నట్లు వైఎస్ జగన్ పేర్కొన్నారు.

### గిరిజనులను సంఘటితం చేసి..

అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవకారుడు. ఆయన 1897, జూలై 4 న ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లులో జన్మించారు. విశాఖపట్నం, గోదావరి జిల్లాల ఏజెన్సీ ప్రాంతంలో (మన్యం) గిరిజనులను సంఘటితం చేసి, వారి హక్కుల కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా 1922లో 'రంపా తిరుగుబాటు' చేపట్టారు. చింతపల్లి తదితర పోలీస్ స్టేషన్లపై దాడులు చేసి, ఆయుధాలను చేజిక్కించుకున్నారు. మన్య ప్రజలు ఆయనను 'మన్యం వీరుడు' అని ప్రేమగా పిలుచుకుంటారు. బ్రిటీషర్లు ఆయనను పట్టుకోవడానికి పదివేల రూపాయల బహుమానం ప్రకటించారు. చివరకు 1924, మే 7న చింతపల్లి అడవుల్లో ఆంగ్లేయులు ఆయనను చెట్టుకు కట్టి కాల్చి చంపారు.

## విజయ్‌ని సీఎం కాకుండా అడ్డుకోవడం అంటే ప్రజా తీర్పుని అగౌరవ పర్చడమే

సంక్షోభంపై ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం పార్టీ అధ్యక్షుడు, ఎంపీ కమల్ హాసన్ తీవ్రంగా స్పందించారు. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ 108 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. ఇది ప్రజా తీర్పును అగౌరవపరచడమేనని, రాష్ట్రానికి జరిగిన అవమానమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో సుదీర్ఘమైన పోస్ట్ పెట్టారు."తమిళనాడు శాసనసభ ఎన్నికలలో ఏ ఒక్క పార్టీకీ ప్రజలు స్పష్టమైన మెజారిటీ ఇవ్వలేదు. రాష్ట్ర చరిత్రలో ఇలాంటి ఫలితం రావడం ఇదే తొలిసారి. 'ప్రజల తీర్పును గౌరవిస్తాం, బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా ఉంటాం' అని నా సోదరుడు ఎంకే స్టాలిన్ ప్రకటించడం ఆయన రాజకీయ పరిపక్వతకు నిదర్శనం. ఆయనను నేను గౌరవిస్తున్నాను. ఇప్పుడు రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు కూడా తమ విధిని నిర్వర్తించాలి. ఇది డిమాండ్ కాదు, వారి రాజ్యాంగపరమైన బాధ్యతను గుర్తుచేయడం మాత్రమే" అని కమల్ హాసన్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.విజయ్ పార్టీని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించకపోవడంపై కమల్ హాసన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

## భూ వివాదాల్లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తాం

జరుగుతున్న 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో మంత్రి ప్రసంగిస్తూ.. రాష్ట్రాన్ని గత పాలకులు విధ్వంసం చేసినా.. పునర్నిర్మించుకుంటున్నామని తెలిపారు. భూ సంబంధిత అంశాల్లో సంస్కరణలు తీసుకువచ్చామని.. అడంగల్లు, పాస్ పుస్తకాలు వేగంగా అందిస్తున్నామని చెప్పారు. 1.37 లక్షల ఎకరాలు 22ఏ నుంచి తొలగించామని మంత్రి వివరించారురిజిస్ట్రేషన్ శాఖను సిటిజెన్ ఫ్రెండ్లీగా తయారు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ సర్వీసులు ఒకటే ప్లాట్ ఫాంపైకి తీసుకురావాలని నిర్ణయించామన్నారు. డిజిటలైజేషన్ ప్రక్రియను వేగంగా చేపడుతున్నామని చెప్పారు. రీసర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి భూ వివాదాల్లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తామని వెల్లడించారు. రాష్ట్రం నుంచి సింగపూర్ దేశానికి అధ్యయనం కోసం వెళ్లామని.. పాలనాపరమైన అంశాలను చాలా నేర్చుకున్నామని అన్నారు. సింగపూర్ దేశంలో ప్రెసిషన్, ఇంటిగ్రేషన్, సైన్స్‌ను పాలనలో ఇంటిగ్రేట్ చేశారన్నారు. గవర్నెన్సు అంటే టీమ్ వర్క్‌గా పని చేస్తున్న విధానం సింగపూర్‌లో ఉందని... ఏపీలోనూ ఇదే అంశాన్ని సీఎం పదేపదే చెబుతున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారునిర్దేశించుకున్న లక్ష్యాలను రీ-ఫోకస్ చేసేందుకు కలెక్టర్ల కాన్సరెన్స్ ఉపకరిస్తోందని సీఎస్ సాయిప్రసాద్ అన్నారు. సుపరిపాలనతో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నది ప్రభుత్వ విధానమని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు- సర్వీస్ డెలివరీ అనేది అత్యంత కీలకమైన అంశమని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి నిర్దేశించిన 10 సూత్రాల ఆధారంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకారమవుతుందన్నారు. పెట్టుబడులను ఆకర్షించటం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేయగలమని తెలిపారు. స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టిస్తేనే అభివృద్ధి, స్వయం సమృద్ధి సాధించగలమన్నారు. విద్య, వైద్యం లాంటి సంక్షేమ కార్యక్రమాలను సమర్ధంగా ప్రజలకు అందించాలన్నారు. సానుకూల దృక్పథంతో ముందుకు వెళ్తూ నిర్ణయాలు తీసుకోవటంలో ఎలాంటి సంకోచం ఉండకూడదని సీఎస్ సాయి ప్రసాద్ పేర్కొన్నారు.

## చంద్రబాబు చెప్పేవి సొల్లు కబుర్లు

ఏపీ సర్కారు పట్టించుకోవడం లేదు. దీనిపై వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ గురువారం తాడేపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. చంద్రబాబు వరుసబెట్టి కలెక్టర్‌లతో కాన్ఫరెన్సులు నిర్వహిస్తున్నారని, కాన్ఫరెన్సుల్లో ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప చేతలు శూన్యమని విమర్శించారు.'రైతులు ధాన్యం కొనాలని మొత్తుకుంటుంటే గోనె సంచులు ఇచ్చే పరిస్థితి కూడా లేదు. రైతులను ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో చంద్రబాబు చెప్పేవి సొల్లు కబుర్లు. అకాల వర్షాలు పడుతుంటే కలెక్టర్లను రైతులను అండగా పంపాలి. కానీ విజయవాడ పిలిచి కాన్ఫరెన్స్ ల పేరుతో సొల్లు మాటలు చెప్తున్నారు. ఏడుసార్లు కలెక్టర్ల సమావేశాలు పెట్టి రైతులకు ఏం న్యాయం చేశారు? గిట్టుబాటు ధరల్లేక రైతులు అల్లాడుతుంటే పట్టించుకోవటం లేదు.మార్కెట్ యార్డుల్లో రైతుల కష్టాలు చూస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయి. కలెక్టర్లతో రైతుల కష్టాలు చూడామని చంద్రబాబు చెప్పాలి. కళ్లాల్లో ఉన్న ధాన్యాన్ని కొనాలి. రైతులు కష్టాలు పడుతుంటే వ్యవసాయ శాఖ మంత్రి సింగపూర్ లో తిరుగుతున్నారు. చేసిన లక్షల కోట్లు అప్పులు ఏమయ్యాయి? రైతులకు గానీ, ఇతర ఏ వర్గానికైనా మేలు చేశారా? కనీసం ఆరోగ్యశ్రీ బకాయిలయినా తీర్చారా? సినిమా డైలాగులు చెప్పటం తప్ప చంద్రబాబు ఇంకేం చేస్తున్నారు? సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండానే సూపర్ సక్సెస్ అని ఎలా అంటారు? సూపర్ సిక్స్ అట్టర్ ప్లాప్. రైతులు అల్లాడి పోతుంటే కాన్ఫరెన్స్ లో సొల్లు కబుర్లు ఎందుకు? అకాల వర్షాలతో రైతులు కష్టపడుతుంటే కలెక్టర్లను విజయవాడ పిలిచి మీటింగులు ఎందుకు? ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రజా సమస్యలను గాలికొదిలేసి దోపిడీ పనిలో ఉన్నారు" అని ప్రశ్నించారు.

## బెంచ్ మార్క్ సెట్ చేసేలా ఏపీ అభివృద్ధి చెందాలి

అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ సందర్భంగా 'బిజినెస్ రిఫార్మర్' అవార్డును దక్కించుకున్న ముఖ్యమంత్రికి మంత్రులు, కలెక్టర్లు మరియు ఉన్నతాధికారులు ఘనంగా అభినందనలు తెలిపారు. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని తాము ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చే క్రమంలో, పరిపాలనలో ప్రభుత్వ సమర్థతను పెంచడం, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేయడమే లక్ష్యంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రూ.9.74 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన నిధులను ఇతర అవసరాలకు మళ్లించిందని, దీనివల్ల కేంద్రం రాష్ట్రానికి రావాల్సిన నిధులను నిలిపివేసిందని మండిపడ్డారు. పారదర్శకత లేని పాలన వల్ల రాష్ట్రానికి చేకూరిన నష్టాన్ని వివరిస్తూ, సరిగ్గా పరిపాలించకపోతే ప్రజలు తిరస్కరిస్తారనే విషయం గత ఎన్నికల తీర్పుతో స్పష్టమైందని అధికారులకు గుర్తుచేశారు.ప్రభుత్వ పనితీరుకు ప్రజల సంతృప్తే అసలైన కొలమానమని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. అధికారులు అందించే ప్రతి సేవలోనూ సామాన్యుడికి మేలు జరగాలని, అప్పుడే ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టేందుకు తాను, పవన్ కళ్యాణ్ కట్టుబడి ఉన్నామని, అందుకు కలెక్టర్లు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. ప్రజా అవసరాలే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత కావాలని ఆయన నొక్కి చెప్పారు. ఈ సదస్సులో భాగంగా పది కీలక సూత్రాలు, జిల్లాల వారీగా జీఎస్డీపీ వృద్ధి రేటు, కేంద్ర పథకాల అమలుపై సుదీర్ఘంగా సమీక్ష జరగనుంది. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారం, కంపెనీల ఏర్పాటు (గ్రౌండింగ్), పెండింగ్‌లో ఉన్న దస్త్రాల (ఫైల్స్) క్లియరెన్స్‌పై ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వనున్నారు. అలాగే.. మంత్రుల బృందం ఇటీవల సింగపూర్ పర్యటనలో అధ్యయనం చేసిన ఉత్తమ పాలనా పద్ధతులను కూడా ఈ సమావేశంలో వివరించనున్నారు.సంక్షేమం అభివృద్ధి, సంపద సృష్టి.. ఈ మూడూ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని, ఈ ఔ-ఔజ సైకిల్‌ను వేగంగా ముందుకు తీసుకెళ్లడం ద్వారానే రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలపగలమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పాలనలో వేగం పెంచి, అభివృద్ధిలో సరికొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేయాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. అమరావతి సచివాలయంలో గురువారం ప్రారంభమైన రెండు రోజుల 7వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర భవిష్యత్ ప్రగతికి స్పష్టమైన మార్గసూచీని ఆవిష్కరించారు.గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రస్తావిస్తూ, "గత పాలకుల నుంచి రూ.9.74 లక్షల కోట్ల అప్పులు, రూ.1.30 లక్షల కోట్ల పెండింగ్ బిల్లులు మనకు వారసత్వంగా సంక్రమించాయి. 94 కేంద్ర ప్రాయోజిత పథకాల నుంచి రూ.10 వేల కోట్లను గత ప్రభుత్వం దారి మళ్లించింది. వారి నిర్వాకం వల్ల రాష్ట్రం గుంతలమయమైన రోడ్లతో విధ్వంసమైంది. అలాంటి క్లిష్ట పరిస్థితుల నుంచి అందరి సహకారంతో గట్టెక్కి, వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టగలిగాం" అని ముఖ్యమంత్రి వివరించారు.

అభివృద్ధి, సంపదతోనే సంక్షేమం

డబ్బులు లేవని చెప్పడం కాదని, వినూత్నంగా ఆలోచించి సంపద సృష్టించడంపై దృష్టి పెట్టాలని సీఎం పిలుపునిచ్చారు. "వెల్ఫేర్, డెవలప్‌మెంట్, వెల్త్ క్రియేషన్ అనేది ఒక సైకిల్ లాంటిది. అభివృద్ధి లేకుండా సంపద లేదు. సంపద లేకుండా సంక్షేమం లేదు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు భద్రత, భరోసా కల్పించాం. ఇప్పుడు పారిశ్రామిక ప్రగతి ద్వారా ఆర్థిక ప్రమాణాలు పెంచుతున్నాం" అని ఆయన తెలిపారు. 26 కొత్త పారిశ్రామిక విధానాలతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏపీపై నమ్మకాన్ని కల్పించామని అన్నారు."కాలేజీ రోజుల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ నడపడం ఒక గర్వకారణంగా భావించేవాళ్లం. ఇప్పుడు అదే సంస్థను ఏపీకి తీసుకురాగలిగాం. రాష్ట్రంలో రోజుకో ఒప్పందం, వారానికో శంకుస్థాపన చేసుకునే స్థాయికి చేరుకున్నాం. ఇప్పటికే రూ.23 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలు చేసుకున్నాం. ఇవి సాకారమైతే 24 లక్షల ఉద్యోగాలు వస్తాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ కంపెనీలు ఏపీకి వచ్చాయి. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లోనూ ముందుకు దూసుకెళ్తున్నాం" అని చంద్రబాబు వివరించారు.

ఫైళ్లు కాదు.. ఫలితాలు కదలాలి

పాలనలో వేగం, జవాబుదారీతనం అత్యంత కీలకమని సీఎం ఉద్ఘాటించారు. "స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ అనేది కేవలం నినాదానికే పరిమితం కారాదు. 'ఫైల్స్ షుడ్ నాట్ మూవ్... రిజల్ట్స్ షుడ్ మూవ్' (ఫైళ్లు కాదు, ఫలితాలు కదలాలి) అనేదే మన విధానం కావాలి. ప్రజల నుంచి వచ్చిన ఆర్థికేతర ఫిర్యాదులను 100 శాతం పరిష్కరించాల్సిందే" అని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో బాగా పనిచేసిన చోట ప్రజల నుంచి సానుకూల స్పందన వస్తోందని, ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా పనిచేయాలని సూచించారు."ఆఫీస్ చెప్పేది డేటా మాత్రమే, క్షేత్రస్థాయికి వెళ్తేనే అసలు నిజం తెలుస్తుంది (ఆఫీస్ టెల్స్ యూ డేటా... ఫీల్డ్ టెల్స్ యూ ట్రూత్). అందుకే కార్యదర్శులు 3 రోజులు, విభాగాధిపతులు 6 రోజులు, కలెక్టర్లు 8 రోజులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలి" అని ఆయన స్పష్టం చేశారు. జిల్లాల మధ్య అభివృద్ధిలో ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని, ఒక జిల్లాలో అమలు చేసిన ఉత్తమ పద్ధతులను మిగతా జిల్లాల్లోనూ అమలు చేయాలని, ఆయా కలెక్టర్లను నోడల్ ఆఫీసర్లుగా నియమిస్తామని ప్రకటించారు. పబ్లిక్ రిలేషన్స్ ఎంత ముఖ్యమో, పబ్లిక్ డెలివరీ కూడా అంతే ముఖ్యమని గుర్తుచేశారు. ఈ సమావేశంలో మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.నిలబెట్టవద్దని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఢిల్లీ వెళుతున్న క్రమంలో విమానాశ్రయం సమీపంలో భారీగా వాహనాలు నిలిచిపోయాయి.తాను వెళుతున్న క్రమంలో, ట్రాఫిక్ నిలిపివేయడంతో వాహనాలు పెద్ద ఎత్తున ఆగడంపై ముఖ్యమంత్రి అసహనం వ్యక్తం చేశారు. తన కాన్వాయ్ కోసం సాధారణ ప్రజల పనులకు ఆటంకం కలిగించవద్దని అన్నారు. కాన్వాయ్ వెళ్లే దారితో పాటు ఎదురుగా వస్తున్న వాహనాలను కూడా ఆపేసి ప్రజలను ఇబ్బంది పెట్టడమేమిటని ప్రశ్నించారు. అలా చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఆంధ్ర.. 'కూల్' క్యాపిటల్!

దిగ్గజ సంస్థ 'క్యారియర్' ఏసీ తయారీ యూనిట్‌కు ఆ సంస్థ ఛైర్మన్, సీఈవో డేవిడ్ ఎల్.గిట్లిన్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. క్యారియర్.. ప్రపంచంలోనే కూలింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన సంస్థగా పేర్కొన్నారు. ఆధునిక ఎయిర్ కండిషనింగ్‌ను ఆవిష్కరించడం నుంచి 50 బిలియన్ డాలర్లకు పైగా విలువ కలిగిన గ్లోబల్ శక్తిగా ఎదగడం వరకు ఈ సంస్థ ఎప్పుడూ ఆవిష్కరణల్లో ముందువరుసలో నిలిచిందన్నారు. రాష్ట్రంలో రూ.వెయ్యి కోట్ల పెట్టుబడి పెట్టడంతో పాటు 3 వేల ఉద్యోగాలు కల్పించనుందని తెలిపారు. క్యారియర్ రావడం.. మన రాష్ట్రం, మన ఎకోసిస్టమ్, మన ముఖ్యమంత్రి విజన్ పట్ల దానికి ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. క్యారియర్‌తో తమకు ఎమోషనల్ కనెక్షన్ ఉందని చెప్పారు. 'మా ఫస్ట్ ఏసీ.. క్యారియర్ కంపెనీదే. చంద్రబాబు తన గదిలో 17 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతను ఇష్టపడతారు' అని అన్నారు. లోకేశ్ ఇంకా ఏం చెప్పారంటే..రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటు ప్రారంభం మాత్రమే.. డేటా సెంటర్ పరికరాల తయారీలో అగ్రగామిగా నిలవాల్సిన అవసరం ఉంది. ఈ డేటా సెంటర్ల నిర్మాణం, పవర్ ఏఐలో ప్రపంచవ్యాప్తంగా పెద్ద పోటీ నడుస్తోంది. ఏపీ ఇప్పటికే ముందంజలో ఉంది. అయితే మనం డేటా సెంటర్లకు ఆతిథ్యం ఇవ్వడం మాత్రమే కాకుండా వాటిని నడిపించే వ్యవస్థలను కూడా నిర్మించాలి. ప్రతి డేటా సెంటర్‌కు అడ్వాన్స్‌డ్ కూలింగ్ సిస్టమ్స్ హై-ఎఫిషియన్సీ చిల్లర్స్, పవర్ ఎలక్ట్రానిక్స్, కంట్రోల్ సిస్టమ్స్, ప్రెసిషన్ మాన్యుఫాక్చరింగ్ అవసరం. మనం ఈ పరికరాల తయారీతో పాటు కీలక సరఫరాదారులుగా మారితే.. అది దేశానికి గొప్ప వ్యూహాత్మక ప్రయోజనంగా మారుతుంది. విశాఖలో ఏఐ డేటా సెంటర్ల నుంచి.. రాష్ట్రవ్యాప్తంగా తయారీ కేంద్రాల వరకు తొలి పూర్తిస్థాయి ఎకోసిస్టమ్ నిర్మించడమే మా లక్ష్యం. ఈ ఎకో సిస్టమ్‌లో డేటా సెంటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, పునరుత్పాదక ఇంధనం, కూలింగ్, థర్మల్ మేనేజ్‌మెంట్, కాంపోనెంట్ మాన్యుఫాక్చరింగ్, స్కిల్డ్ వర్క్ ఫోర్స్ ఉంటాయి. ఎకోసిస్టమ్‌లో భాగంగానే క్యారియర్ ఏపీని ఎంచుకుంది. మా రాష్ట్రాన్ని ఎంచుకున్నందుకు ధన్యవాదాలు. ఇది ప్రారంభం మాత్రమే. ఈ సంస్థ ఇక్కడ రీసెర్చ్ అండ్ డెవల్‌పమెంట్ సెంటర్‌ను కూడా ఏర్పాటుచేయాలని కోరుకుంటున్నాను. క్యారియర్ ప్లాంట్ ద్వారా భారతదేశ హీటింగ్, వెంటిలేషన్-ఎయిర్‌కండిషనింగ్ (హెచ్‌వీఏసీ) తయారీ బలపడుతుంది. దిగుమతులపై ఆధారపడడం తగ్గుతుంది. బలమైన స్థానిక సప్లయ్ చైన్ ఏర్పడుతుంది. తదుపరితరం డేటా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు బలం చేకూరుతుంది.శ్రీసిటీలో తమ సంస్థకు ఇది చరిత్రాత్మక ఘట్టమని క్యారియర్ ఇండియా ఎండీ సుందరేశన్ నారాయణ్ చెప్పారు. క్యారియర్ బ్రాండ్‌ను తదుపరిస్థాయికి తీసుకెళ్తామని.. 40 ఏళ్లుగా ఇండియాలో తమ సంస్థ ఉందని.. మరో 40 ఏళ్లు నడిచేందుకు క్యారియర్స్‌కు సంబంధించిన అన్నిరకాల ఉత్పత్తులను ఇక్కడ తయారు చేయబోతున్నామని తెలిపారు. దేశ భవిష్యత్‌కు ఏపీ కీలకంగా మారనుందన్నారు. చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం బిజినెస్ ఫ్రెండ్లీగా ఉందని, స్వర్ణాంధ్ర-2040లో క్యారియర్ కూడా భాగస్వామి కానుందని చెప్పారు. సీఈవో డేవిడ్ గెట్లిన్ మాట్లాడుతూ.. తమ సంస్థ యూనిట్ ఏర్పాటుకు ప్రభుత్వ సహకారం మరువలేనిదన్నారు. ఇండియాలో ఉన్నంతగా క్యారియర్ వృద్ధి మరే దేశంలోనూ లేదని తెలిపారు. సంస్థ ప్రతినిధులు లోకేశ్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో క్యారియర్ ప్రతినిధులు మైకేల్ ఎల్.గియర్జెస్, మైక్ డుయిజర్, నాదియా విల్లెనెవ్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.శ్రీసిటీ ఇండస్ట్రియల్ పార్క్ మాత్రమే కాదు.. గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ హబ్. ఇది 8500 ఎకరాల్లో విస్తరించి ఉంది. 31 దేశాల నుంచి 250కి పైగా కంపెనీలు శ్రీసిటీలో ఉన్నాయి. ఇక్కడి నుంచి 6 బిలియన్ డాలర్లకు పైగా విలువైన ఎగుమతులు జరుగుతున్నాయి. 70 వేల మందికి పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందారు. వీరిలో సగం మంది మహిళలే. ఆటోమొబైల్స్ నుంచి ఎలక్ష?ట్రానిక్స్‌వరకు.. ఫుడ్ ప్రాసెసింగ్ నుంచి ప్రిసిషన్ ఇంజనీరింగ్ వరకు శ్రీసిటీ మేకిన్ ఇండియా, మేడిన్ ఆంధ్రప్రదేశ్‌కు ఉత్తమ నమూనాగా నిలుస్తోంది. ఈ రోజు మరో గొప్ప ఘనతను ఖాతాలో వేసుకుంది.అందరూ ఏపీనే ఎందుకు ఎంచుకుంటున్నారని అడుగుతున్నారు. ఇందుకు మూడు కారణాలున్నాయి. మొదటిది.. అద్భుతమైన ట్రాక్ రికార్డ్, అనుభవం ఉన్న ముఖ్యమంత్రి, కసితో పనిచేసే యూత్ టీమ్. రెండోది.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. ఒక్క జూమ్ కాల్‌తోనే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ వచ్చింది. మూడో కారణం.. రాష్ట్రంలో ఉన్న డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు. భూకేటాయింపుల నుంచి అనుమతుల వరకు మీతో కలిసి ఉంటాం. ఒక్కసారి మాతో చేతులు కలిపిన తర్వాత అది మీ ప్రాజెక్టు కాదు..

## కూటమి పాలనలో 'అన్నదాత' విలవిల.

మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను నట్టేట ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పుష్కరాల్లో చంద్రబాబు షూటింగ్ పిచ్చికి 29 మంది బలికావడాన్ని గుర్తు చేస్తూ, ఇప్పుడు కూడా ఏర్పాట్లలో అశ్రద్ధ వహిస్తూ కేవలం మాక్ డ్రిల్స్ తో కాలక్షేపం చేస్తున్నారని, తక్షణమే పుష్కరాల నిర్వహణ, నిధులు పై మాస్టర్ ప్లాన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే...రాష్ట్రంలో రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. వరి, మొక్కజొన్న, మామిడి ఇలా ఏ పంటకూ మద్దతు ధర లభించక రైతులు అయినకాడికి అమ్ముకుంటున్నారు. ఏటా రూ. 20 వేల పెట్టుబడి సాయం ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు, రెండేళ్లలో ప్రతి రైతుకు రూ. 40 వేలు బాకీ పడ్డారు. కేంద్ర సాయంతో కలిపి నేడు ప్రతి రైతు ఖాతాలో రూ. 52 వేలు జమ కావాల్సి ఉందని, కానీ ప్రభుత్వం ఆ ఊసే ఎత్తడం లేదు. వైయస్ జగన్ హయాంలో పేదలకు అందజేసిన ఇళ్ల పట్టాలు, జగనన్న కాలనీలను కూటమి ప్రభుత్వం అటకెక్కించింది. గతంలో తాము ఇచ్చిన ఇళ్లను 'అగ్గిపెట్టెలు' అని విమర్శించిన చంద్రబాబు.. ప్రతి పేదవాడికి 2 నుండి 3 సెంట్ల స్థలం ఇస్తామన్న హామీని ఎందుకు అమలు చేయడం లేదు. రాజమండ్రిలో 25 వేల మందికి కలెక్టర్ చేతుల మీదుగా ఇచ్చిన పట్టాలను ఎందుకు ముందుకు తీసుకెళ్లడం లేదు. కనీస మౌలిక సదుపాయాలు లేక టిడ్కో ఇళ్లు ఖాళీగా ఉన్నాయని, లబ్ధిదారులపై ఈఎంఐల భారం వేయడం దారుణం. టిడ్కో ఇళ్ల కోసం ధర్నాలు చేస్తున్నారు. ఒకవైపు టిడ్కో ఇళ్లకు కనీస మౌలిక సదుపాయాలు అందించలేదు.. వాటి కోసం లబ్ధిదారులు ధర్నాలు చేస్తుంటే మరోవైపు వారికి ఈఎమ్ఐలు మొదలుకావడంతో ఆందోళన చెందుతున్నారు. చాలా చోట్ల టిడ్కో ఇళ్లు ఖాళీగా ఉన్నాయి. కారణం కనీస మౌలిక సదుపాయాలు కల్పించని దౌర్భాగ్య పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం ఉంది. ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యమే. ఏ రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు ఉండే అవకాశం లేదు. మరో కీలకమైన అంశం రాజమండ్రి పుష్కరాలకు సంబంధించి సరిగ్గా ఏడాది కాలం ఉంది. ఈ నేపథ్యంలో ఎస్పీతో పాటు అధికారులు మాక్ డ్రిల్లింగ్ చేశారు. క్రౌడ్ మేనేజిమెంట్ పై మాక్ డ్రిల్లింగ్ చేశారా? భక్తులు ఎక్కువగా వస్తే షూటింగ్ ఎలా చేయాలన్నదానిపై మాక్ డ్రిల్లింగ్ చేశారా? కారణం గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఆయన పబ్లిసిటీ కోసం ప్రజలను జమ చేసి.. షూటింగ్ చేసినప్పుడు తొక్కిసలాటలో 29 మంది చనిపోయారు. పుష్కరఘాట్ ప్రాంతానికి భక్తులు ఎక్కువ సంఖ్యలో అక్కడకే వస్తారు.

## అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటా

ముఖ్య కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, తన రాజకీయ ప్రస్థానం, పార్టీ తీసుకున్న నిర్ణయాలపై వివరిస్తూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఒకానొక దశలో కన్నీళ్లు ఆపుకోలేక, ప్రెస్ మీట్‌ను మధ్యలోనే ముగించి అక్కడి నుంచి వెళ్లిపోవడం చర్చనీయాంశమైంది.పార్టీ పట్ల తనకున్న నిబద్ధతను చాటుకుంటూ, అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా తాను శిరసావహించి కట్టుబడి ఉంటానని వర్మ స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలోనూ పార్టీ ప్రయోజనాలే పరమావధిగా పనిచేయాలని హైకమాండ్ సూచించిందని, అప్పటి నుంచి తాను నిరంతరం పార్టీ బలోపేతం కోసమే శ్రమించానని గుర్తుచేశారు. తాను ఎప్పుడూ పార్టీకి వ్యతిరేకంగా పనిచేయలేదని, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా బాధ్యతలు నిర్వర్తించానని ఆయన భావోద్వేగంతో వివరించారు. పిఠాపురం నియోజకవర్గంలో కూటమి పక్షాల మధ్య ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయం చేసుకునేందుకు ఒక ప్రత్యేక కమిటీని వేయాలని తానే స్వయంగా మంత్రి నారా లోకేష్‌ను కోరినట్లు వర్మ వెల్లడించారు. తనను సంప్రదించిన తర్వాతే అధిష్టానం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన స్పష్టం చేశారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాలే ముఖ్యమని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.చివరిగా.. పిఠాపురం టీడీపీ శ్రేణులకు ఆయన కీలక సూచనలు చేశారు. పార్టీ సభ్యులందరూ అధిష్టానం జారీ చేసిన ఆదేశాల మేరకు నడుచుకోవాలని, కూటమి విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వర్మ కన్నీటి పర్యంతమవ్వడంతో అక్కడ ఉన్న కార్యకర్తలు కూడా కొంత ఆవేదనకు లోనయ్యారు. రాబోయే రోజుల్లో పిఠాపురం రాజకీయాల్లో వర్మ పాత్ర ఎలా ఉండబోతుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.పిఠాపురం నియోజకవర్గంలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్‌గా వ్యవహరిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మను ఆ బాధ్యతల నుంచి అధిష్ఠానం తప్పించింది. ఈ నిర్ణయం స్థానిక రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్టీ వ్యవహారాలను పర్యవేక్షించేందుకు త్వరలోనే ఒక ప్రత్యేక కమిటీని నియమించనున్నట్లు తెలుస్తోంది. ఈ కమిటీ ఏర్పాటుపై టీడీపీ అధిష్ఠానం కసరత్తు ప్రారంభించింది.ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే వర్మ పిఠాపురంలోని పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. తనను ఇంఛార్జ్ బాధ్యతల నుంచి తప్పించడంపై స్పందిస్తూ, . పార్టీ అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా దానికి తాను కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు.

## నిడదవోలుకు ఆధ్యాత్మిక శోభ.. ఆలయాల అభివృద్ధికి భారీ ఊతం

ఆలయాల్లో మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. ఆ వివరాలను మంత్రి గురువారం వెల్లడించారు. ఇక సామాజికంగా వెనుకబడిన వర్గాల కాలనీల్లో భక్తి వాతావరణాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని శ్రీవాణి ట్రస్ట్ నిధుల ద్వారా భజన మందిరాల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ కార్యక్రమం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో ఆధ్యాత్మిక కార్యకలాపాలకు ప్రత్యేక వేదికలు సిద్ధం కానున్నాయి.అభివృద్ధి ప్రణాళికలో భాగంగా పెరవలి మండలంలోని నడుపల్లి గ్రామంలో ఉన్న శ్రీ దుర్గామాత ఆలయ అభివృద్ధికి స్థలం, నిధులు కేటాయించగా.. మల్లేశ్వరం గ్రామంలోని శ్రీ వినాయక స్వామి ఆలయానికి కూడా ప్రత్యేక నిధులు మంజూరయ్యాయి. అలాగే ఉండ్రాజవరం మండలంలోని పాలంగి గ్రామంలో ఉన్న శ్రీ కొండాలమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి అవసరమైన భూమి, ఆర్థిక సహాయం కూడా ప్రభుత్వం ఆమోదించింది. ఈ చర్యలతో గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల రూపురేఖలు మారనున్నాయి. రాబోయే గోదావరి పుష్కరాలు నాటికి నియోజకవర్గంలోని ప్రధాన పుణ్యక్షేత్రాలన్నింటినీ సర్వాంగసుందరంగా తీర్చిదిద్దేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. భక్తులకు దర్శనం, పార్కింగ్, తాగునీరు, విశ్రాంతి వసతులు, పరిశుభ్రత వంటి అంశాల్లో అత్యుత్తమ సౌకర్యాలు కల్పించడంపై దృష్టి సారించినట్లు వెల్లడించారు. ఆగమ శాస్త్ర నియమాలకు అనుగుణంగా, సంప్రదాయాలకు భంగం కలగకుండా నిర్మాణాలు చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేసి భక్తులకు అంకితం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఈ నిర్ణయాలతో నిడదవోలు నియోజకవర్గం ఆధ్యాత్మిక పర్యాటకంగా మరింత గుర్తింపు పొందే అవకాశాలు కనిపిస్తున్నాయి.అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాలకు వస్తే, వారాల తరబడి అక్కడే పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందన్నారు. సకాలంలో కొనుగోళ్లు జరపాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఈ విషాదం చోటుచేసుకుందన్నారు. వానొస్తే తడవకుండా టార్పాలిన్లు కప్పే క్రమంలో గోడలు కూలి, షెడ్లు పడి రైతన్నలు ప్రాణాలు పోగొట్టుకున్నారు. క్వింటాలు ధాన్యానికి కనీస మద్దతు ధర, మండీ హమాలీ ఖర్చులు, రవాణా ఛార్జీలు, ఐకేపీ సెంటర్లు, రైతు సంఘాలు, మార్కెట్ యార్డులకు కమీషన్, గోడౌన్లకు ఛార్జీలు, ప్రభుత్వ అధికారులకు ఛార్జీలు, వడ్ల బస్తాలకు, గన్నీ బ్యాగులకు ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసేందుకు బాధ ఏమిటని రైతులు ఆరుగాలం కష్టపడి పంట పండించి కల్లాలకు తీసుకొస్తే రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుండా బాధ్యతారహితంగా వ్యవహరించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ సర్కారు కళ్లు తెరిచి యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి. చనిపోయిన రైతుల కుటుంబాలకు వెంటనే భారీ పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అన్నదాతల ప్రాణాలతో చెలగాటం ఆడితే ప్రజలు ఈ సర్కారును క్షమించరని హెచ్చరించారు. రైతు బతికితేనే దేశం బతుకుతుందనే సత్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలని సూచించారు.దేశవ్యాప్తంగా బీజేపీని ప్రజలు ఆదరిస్తున్నారని, తెలంగాణలో కూడా బీజేపీకి సానుకూల పవనాలు వీస్తున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ధీమా వ్యక్తం చేశారు.

# కళ



హృదయాన్ని స్పందింపజేసిఆనందాన్ని కలిగించేది కళకళ కళ కోసం కాదుసమాజ హితం కోసంఈ కళలు రెండు రకాలులలిత కళలుఔపయోగిక కళలుమనస్సుకు ఆహ్లాదాన్నికలిగించేవి లలిత కళలులలిత కళల పరమావధిఅలౌకిక ఆనంద ప్రాప్తిఆది మానవుడు తన భావాలనుఆవేశంతో, దుఃఖంతో, సంతోషంతోచెప్పడానికి చేసిన ప్రయత్నంలోకవిత్వం ఆవిర్భవించిఅనంతరం క్రమ వికాశం పొందింది కళలు మానవులకు ఉల్లాసాన్నికలిగించే ఏకైక సాధనాలుజీవన పోరాటంలోఅలసి పోయిన మానవులకుకాసేపు విశ్రాంతి నిచ్చిమానసిక ఆనందాన్ని కలిగిస్తాయిపూర్వ కాలం నుండి ఈనాటి వరకులలిత కళలు ఏదో ఒక రూపంలోఏదో ఒక విధంగా అనుభవిస్తూప్రజలు ఆనందిస్తూనే ఉన్నారు.రచన : కె.మురళీమోహన్ రాజు నెల్లూరు. చరవాణి : 9866179385

## 9 5 2026 శనివారం రోజున

## చిల్లకూరు మండలం తాసిల్దార్ కార్యాలయం నందు ప్రజాదర్బార్





నిర్వహించి ఆ కార్యక్రమం ద్వారా భూ సమస్యలు ఇంటి సమస్యలు విషయమై రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశం సునీల్ కుమార్ గారి ఆధ్వర్యంలో చెల్లకూరు మండల అధ్యక్షుడు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి మరియు చిల్లకూరు మండలం ఎమ్మార్వో మరియు రెవిన్యూ డిపార్ట్మెంట్ సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించి వివిధ పంచాయతీ గ్రామ ప్రజల నుంచి అర్జీలను తీసుకొని సత్వరమే వారికి న్యాయం జరిపే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల వివిధ గ్రామాల నాయకులు అధికారులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం విజయవంతం చేయడం జరిగింది

# దీదీ అరాచకాలు ఇక చల్లవు....

### పశ్చిమ బెంగాల్ లో బీజేపీ ముఖ్యమంత్రి ప్రమాణం...... నెల్లూరు లో సంబరాలు....





నెల్లూరు సిటీ.. మే 9/(విజ్ఞాన్ ప్రతినిధి )... పశ్చిమ బెంగాల్లో నేటి నుంచి నూతన అధ్యాయనం ప్రారంభమైందని 15 ఏళ్ల మమతా బెనర్జీ దుష్ట పాలన అంతమై నేడు నూతనంగా కొలువు తీరుతున్న భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బెంగాల్ రాష్ట్రం నబుతో న భవిష్యత్ అన్న విధంగా ఇటు అభివృద్ధి అడ్డు సంక్షేమం బెంగాల్ ప్రజలకు దక్కన్ ఉందని అన్నారు భారతీయ జనతా పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, శనివారం బెంగాల్లో బిజెపి ప్రభుత్వం ప్రమాణస్వీకార కార్యక్రమం జరగడంతో నగరంలోని వీఆర్సీ సెంటర్లో బిజెపి శ్రేణులు విజయోత్సవాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బెంగాల్ రాష్ట్రంలో నేడు బిజెపి అధికారం చేపడుతుందంటే ఎందరో కార్యకర్తల త్యాగపలం అన్నారు.. బెంగాల్లో రోహింగ్యాల కు చేక్ మిడతల....... బెంగాల్ రాష్ట్రంలో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సాగిన పాలన అంతా అరాచక పాలనని బాంగ్లాదేశ్ కు చెందిన రోహింగీయాలు బెంగాల్లోకి చొరబడి అమాయకుల ప్రాణాలలో తీశారని ఇక ముందు రోజుల్లో వారి ఆటలు సాగవని బిజెపి సీనియర్ నాయకుడు మిడతల రమేష్ పేర్కొన్నారు... ఇప్పటికే బంగ్లాదేశ్ సరిహద్దులు దాటి రోహింగ్యాలు బంగ్లాదేశ్ కి వెళ్ళిపోతున్నారని అన్నారు...... ఒక్క రోజుతో వచ్చిన విజయం కాదు... పశ్చిమ బెంగాల్లో మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని ఎదుర్కునే క్రమంలో అనేకమంది బిజెపి కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారని బిజెపి సీనియర్ నాయకుడు బైరి శ్రీనివాసులు పేర్కొన్నారు.. దాదాపు 15 ఏళ్ల పాటు భారతీయ జనతా పార్టీ కార్యకర్తల శ్రమ పట్టుదల నిర్విరామ పోరాటం వీటికి తోడు భారత ప్రధాని నరేంద్ర మోడీ హోం మంత్రి అమిత్ షాలు చేసిన కృషి వలన నేడు బిజెపి ప్రభుత్వ ఏర్పాట అయిందని అన్నారు.. మహిళా ముఖ్యమంత్రి రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువు... గంటా విజయశ్రీ.... పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి గా ఉన్న మమతా బెనర్జీ మహిళలు రాత్రి 8 గంటలకు తర్వాత బయటకు రావద్దని ఒక మహిళగా చెప్పడం దుర్మార్గమని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గంట విజయశ్రీ అన్నారు.. మమతా ప్రభుత్వం చేసిన పాపాలకు మూల్యం ముందు ముందు రోజుల్లో చెల్లించుకోక తప్పదు అన్నారు... ఈ కార్యక్రమంలో మూలపేట మండల అధ్యక్షురాలు చిత్తూరు వెంకట పద్మావతి, నరాల సుబ్బారెడ్డి, పైడిమాని సృజన, సుబ్బయ్య, చిట్టిబాబు, శ్రీనివాసులు, ఆటో కార్మిక సంఘ నాయకులు, సుబ్బారావు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమాజసేవతోనే మానవ హక్కుల గౌరవం లభిస్తుందని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ






డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి అన్నారు. శనివారం నగరంలోని హోటల్ విశ్రాంతి నందు జరిగిన హ్యూమన్ రైట్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర ముస్లిం మైనార్టీ చైర్మన్ షేక్ బాషా పదవి బాధ్యతలు స్వీకరించారు. సమాజ సేవ అంకితభావం కలిగి నగరంలో మున్సిపల్ ప్రజా ప్రతినిధిగానే కాకుండా కరోనా విపత్తు సమయంలోనూ, బాధితులకు అండగా నిలబడడం తోపాటు, పలు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన షేక్ బాషాను హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ రాష్ట్ర నాయకుడిగా నియమించిన జాతీయ చైర్మన్ తాళ్లూరి ప్రసన్నకుమార్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ దేశ విజయకుమార్ లను అభినందించారు. జాతీయ చైర్మన్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రజలకు సమస్యలకు చట్టంతో కూడిన సేవా నిర్వహణ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ముఖ్య కార్యాచరణ అని పేర్కొంటూఆర్తులందరికీ సేవ చేసేందుకు ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా కమిటీలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ చైర్మన్ రాజా రమేష్, జీవీ గిరీష్ కుమార్, హనుమంతరావు,సి సుధీర్ నాయుడు తోపాటు పలు జిల్లాల ప్రతినిధులు పాల్గొని సమాజ సేవకులను ఘనంగా సన్మానించారు.

## వర్షాకాలం దృష్ట్యా పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు





విజ్ఞాన్ దినపత్రిక కృష్ణా జిల్లా ప్రతినిధి , ఉయ్యూరు: రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ఉయ్యూరు పురపాలక సంఘ పరిధిలో పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు కమిషనర్ ఎం. సుభాష్ చంద్రబోస్ తెలిపారు. శనివారం పట్టణంలోని ప్రధాన వీధిలో డ్రైనేజీల పూడిక తీత పనులను ప్రారంభించిన ఆయన వర్షాకాలంలో వచ్చే వర్షపు నీటితో పాటు, ప్రజలు వాడే వాడకనీటి వలన డ్రైనేజీలు పొంగి రోడ్డుపైకి మురుగునీరు రావటం జరుగుతుందని, ఫలితంగా అంటు వ్యాధులు ప్రబలటమే కాక రోడ్లు పాడైపోయే అవకాశం ఉన్నదని, దాని దృష్టిలో ఉంచాలని ముందు జాగ్రత్త చర్యగా వర్షాకాలానికి ముందే పట్టణంలోని అన్ని డ్రైనేజీలను పూడిక తీసి ప్రవాహానికి వీలు కల్పిస్తున్నామని చెప్పారు. పట్టణ ప్రధాన వీధికి ఇరువైపులా ఉన్న ప్రధాన డ్రెయిన్లు, శివాలయం రోడ్డు, రావిచెట్టు బజారు, తదితర అంతర్గత రోడ్ల నుంచి వచ్చే మురుగు నీటిని ప్రధాన డ్రెయిన్ కు అనుసంధానం చేసి పారుదల సౌకర్యాన్ని మెరుగుపరచదలిచామని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం చేస్తున్న ఈ పనికి వ్యాపారస్తులు, ప్రజలు సహకరించి డ్రెయిన్ పై ఉన్న ఆక్రమణలను తొలగించి సహకరించాలని కోరారు. ఫోటో డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న కమిషనర్ బోస్

# కరపత్రాల ఆవిష్కరణ

### మే 18 వ తేది సోమవారం సాయంత్రం నిషాన్

### మే 23 వ తేది శనివారం గంధమహోత్సవం

### కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దర్గా కమిటీ..



గూడూరు: గూడూరు పట్టణంలో వెలసియున్న హజరత్ సయ్యద్ హాషిమ్ హుస్సేనీ జాఫర్ మస్తాన్ ఔలియా వారి గంధమహోత్సవ కరపత్రాలను శనివారం సాయంత్రం దర్గా ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ చేతుల మీదుగా కమిటీ సభ్యుల సమక్షంలో దర్గా ఆవరణంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బక్రీద్ మాసం చంద్రోదయం రోజున సాయంత్రం హజరత్ సయ్యద్ హాషిమ్ హుస్సేనీ జాఫర్ మస్తాన్ ఔలియా వారి దర్గా నందు నిషాన్ జండా కార్యక్రమం జరుగుతుందని ఐదవ రోజున గంధం జరుగుతుందని దాదాపు 100 సంవత్సరాల నుండి ఈ సంప్రదాయం జరుగుతూ వస్తుందని అందులో భాగంగా ఈరోజు గంధమహోత్సవ కరపత్రాలను ఆవిష్కరించామని అన్నారు. కమిటీ సభ్యులు మత గురువు మగ్దూమ్ మాట్లాడుతూ ఈనెల 18 వ తేదీ సోమవారం సాయంత్రం ఏడు గంటలకు నిషాన్ కార్యక్రమం జరుగనుందని మే 23వ తేదీ శనివారం గంధమహోత్సవం జరుగుతుందని భక్తుల సౌకర్యార్థం దర్గా ఆవరణములో నిషాన్ రోజున మరియు గంధమహోత్సవం రోజు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించదలిచామని కావున భక్తులందరూ ఈనెల 18న జరిగే నిషాన్ జండా కార్యక్రమంలో అలాగే 23 వ తేది జరిగే గంధమహోత్సవం లో పాల్గొనవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షులు రియాజ్ అహ్మద్,మతగురువులు మగ్దూమ్ అలీషా,మస్తాన్ ఖాదరి,కమిటీ సభ్యులు షానవాజ్,గోల్డెన్ గౌస్,అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# కారు ఢీకొని బాలుడికి గాయాలు

విజ్ఞాన్ దినపత్రిక కృష్ణాజిల్లా ప్రతినిధి ,ఉయ్యూరు: ఉయ్యూరు పట్టణ పోలీస్ స్టేషన్ సమీపాన సైకిల్ను కారు ఢీకొని బాలుడికి గాయాల య్యాయి. పోలీసుల వివరాల ప్రకారం పోలీస్ స్టేషన్ ఎదురు రోడ్డులో నివసించే అబ్దుల్ నగీమ కుమారుడు సమీర్(10) శనివారం సైకిల్ తొక్కుతూ ప్రధాన రహదారి పైకి రాగా మార్కెట్ సెంటర్ నుండి బస్ స్టాండ్ వైపు వెళుతున్న కారు ఢీకొంది. ఈప్రమాదంలో సైకిల్ తోపాటు సమీర్ను కారు కొంతదూరం రోడ్డుపై ఈడ్చుకు వెళ్లడంతో గాయాలయ్యాయి. బాలుడిని చికిత్స నిమిత్తం ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసునమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# రైతు సంక్షేమం కు మరో మలుపు

### డ్రోన్ సేవలపై బీదా, కాకర్ల,కావ్య..



కావలి, విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ : కావలి పరిసర ప్రాంత రైతులకు వ్యవసాయ డ్రోన్ సేవలు అందుబాటులో కి రావడం రైతు సంక్షేమం లో నూతన మలుపుగా రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, కావలి, ఉదయగిరి ఎమ్మెల్యేలు క్రిష్ణా రెడ్డి, కాకర్ల సురేష్ లు పేర్కొన్నారు.?తేజస్విని డ్రోన్ టెక్ మరియు సైఫెరో సిండికేట్ టెక్ సొల్యూషన్స్ ద్వార



కాంద్ర సతీష్ ముసునూరు లో ఏర్పాటు చేసిన డ్రోన్ సేవా కేంద్రం ను వారు ప్రారంభించారు.పెరుగుతున్న ఆధునిక సాంకేతికతను రైతు సంక్షేమం కు వినియోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్న క్రమంలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ సతీష్ డ్రోన్ వ్యవస్థ ను జిల్లాలో తొలి సారిగా కావలి లో ఏర్పాటు చేయడం పట్ల మస్తాన్ రావు, క్రిష్ణా రెడ్డి, సురేష్ లు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సతీష్, సైఫెరో సిండికేట్ టెక్ మేనేజర్ వరదరాజన్ లు మాట్లాడుతూ?తమ వద్ద వివిధ రకాల వ్యవసాయ డ్రోన్లు లభిస్తాయి:6 డ్రోన్లు: 10 లీటర్ల సామర్థ్యం,?శ8 డ్రోన్లు 20 లీటర్ల సామర్థ్యం.తో లభిస్తాయని తెలిపారు.30 లీటర్ల వరకు గరిష్ట సామర్థ్యం గల డ్రోన్ లు 30 కేజీల యూరియా చల్లగల డ్రోన్లు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.?అన్ని రకాల వ్యవసాయ డ్రోన్లకు సర్వీస్, రిపేర్ మెయింటెనెన్స్ సౌకర్యం ఉందని.వ్యవసాయ డ్రోన్లకు సంబంధించిన అన్ని రకాల విడిభాగాలు లభిస్తాయని.?బ్యాటరీ రిపేర్: డ్రోన్ బ్యాటరీలకు సంబంధించిన రిపేర్ పనులకు తాము హామీ అని తెలిపారు వ్యవసాయ డ్రోన్లకు సంబంధించి రైతులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని సతీష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కావలి వింజమూరు దేశం నేత వనిపెంట సుబ్బారెడ్డి, మాజీ జడ్ పి టి సి దామా మహేష్ , ముసునూరు శ్రీ హరి నాయుడు కావలి,ఉదయగిరి ప్రాంతాలక పలు రాజకీయ పార్టీల రైతు నేతలు, రైతులు , పాల్గొన్నారు.

# నైతిక విలువలతో కూడిన ఆధ్యాత్మిక విద్య అవసరం



విజ్ఞాన్ దినపత్రిక కృష్ణా జిల్లా ప్రతినిధి ,ఉయ్యూరు: ఆధునిక కాలంలో పిల్లలకు ప్రాపంచిక విద్యతో పాటు నైతిక విలువలు, ఆధ్యాత్మిక విద్య నేర్పించవలసిన అవసరం ఎంతైన ఉందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎం.ఏ షరీఫ్ అన్నారు. ఆల్ హీరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం విద్యార్థులకు నిర్వహించిన వేసవి శిక్షణ తరగతులు ముగింపు సందర్భంగా శనివారం నిర్వహించిన కార్యక్రమంలో షరీఫ్, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ పాల్గొని శిక్షణ సమయంలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బమతులు అందచేశారు. ఈసందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ, ఇస్లాంలో నైతిక విలువలకు అధిక ప్రాధాన్యం ఉంటుందని చిన్నప్పటి నుండే పిల్లలకు నైతికవిలువలు నేర్పడం వల్ల సమాజంలో మంచి పౌరులుగా ఎదుగుతారన్నారు. రాజేంద్రప్రసాద్




మాట్లాడుతూ, వేసవి శెలవల్లో పిల్లలు చెడుమార్గాల్లో పయనించకుండా ఆల్ హీరా ఫౌండేషన్ నైతిక విలువల గురించి తరగతులు నిర్వహించడం మంచి పరిణామమని, తల్లిదండ్రులు పిల్లలకు చదువు ఒక్కటే కాకుండా ప్రతిరోజూ ఆధ్యాత్మి కత, నీతి నిజయాతీల గురించి వివరించాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా మంచి సమాజానికి బాటలు వేసినవారవుతారని సూచించారు. ప్రముఖ ఉలేమాలు, మసీద్ ఇమాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక హంగులతో రోటరీ కంటి వైద్యశాల



విజ్ఞాన్ దినపత్రిక కృష్ణా జిల్లా ప్రతినిధి , ఉయ్యూరు : మారుతున్న టెక్నాలజీ అనుగుణంగా ఉయ్యూరు రోటరీ కంటి వైద్యశాలను ఆధునిక హంగులతో తీర్చిదిద్దుతున్నామని రోటరీ కమ్యూనిటీ ట్రస్ట్ చైర్మన్ జి వెంకటేశ్వరావు తెలిపారు. శనివారం వైద్యశాలలో రోటరీ గ్లోబల్ గ్రాంట్ ద్వారా రూ. 30 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన అత్యాధునిక రెటినా (కంటి వెనుక పొర) పరీక్షా పరికరం 'ఫండస్ కెమెరా'ను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన ఈ పరికరం ద్వారా ప్రాథమిక దశలోనే కంటిలో లోపాన్ని గుర్తించి చికిత్స అందించవచ్చు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు ట్రస్ట్ సభ్యులు పుర ప్రముఖులు పాల్గొన్నారు. ఫోటో ప్రసంగిస్తున్న వెంకటేశ్వరరావు

## పవన్ కళ్యాణ్ తో మత్స్యకార భేటీకి గ్రీన్ సిగ్నల్...ఎమ్మెల్యే బొమ్మిడి నాయక్

### రాష్ట్ర మత్స్యకార కార్యదర్శి కోడింగారి శ్రీను ఆధ్వర్యంలో మత్స్యకారుల సమావేశం





కావలి విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ : జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇంచార్జి అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం శ్రీకాళహస్తిలో కావలి నియోజకవర్గ మత్స్యకార నాయకులతో జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార ఛైర్మన్ మరియు నర్సాపూర్ ఎమ్మెల్యే బొమ్మిడి నాయక్ తో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా మత్స్యకార నాయకులు సమర్పించిన వినతిపత్రంలో హైస్పీడ్ పెద్ద బోట్లు ఆంధ్రప్రదేశ్ సముద్ర పరిధిలో అక్రమంగా ప్రవేశించడం వల్ల మత్స్యకారులకు జరుగుతున్న ఆస్తి నష్టం, వలలు మరియు చిన్న పడవలు ధ్వంసం కావడం వంటి సమస్యలను వివరించారు. ఈ సమస్యను జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం కల్పించాలని కోరారు.దీనిపై స్పందించిన బొమ్మిడి నాయక్ పూర్తి వివరాలతో త్వరలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలిసి సమస్యను వివరిస్తానని, అలాగే మత్స్యకార ప్రతినిధులకు అపాయింట్మెంట్ కూడా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కూడా కలిసి మత్స్యకారుల సమస్యపై చర్చిస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార కార్యదర్శి కోడింగారి శ్రీనివాసులు, బిసి ఐక్యతభవన్ అధ్యక్షులు చిన్ని వరప్రసాద్, మత్స్యకార సంఘ అధ్యక్షులు గోవింద్ పూర్తి వివరాలు వారికి అందించారు. కావలి నియోజకవర్గ మత్స్యకార అధ్యక్షుడు ప్రళయకావేరి రవి, రూరల్ మండల ఉపాధ్యక్షుడు వెంకయ్య బాబు, తుమ్మలపెంట అధ్యక్షుడు కొండూరు వెంకటేశ్వర్లు, రూరల్ మండల కార్యదర్శి చిన్నింగారి బాలు, రూరల మండల కార్యదర్శి కొండూరు వెంకటేశ్వర్లు, కావలి రూరల్ మండల ఉపాధ్యక్షుడు వాఇల వెంకయ్య బాబు, తుమ్మలపెంట పంచాయితీ ఉపాధ్యక్షుడు రాసాని ఇమాన్యుల్, డాక్టర్ దినకర తేజ, బోగోలు మండల కార్యదర్శి కాటంగారి దినకర్ తేజ, సాలిపేట పంచాయతీ అధ్యక్షుడు సింగోని రాము, నీటిసంఘ అధ్యకుడు, రమేష్, శ్రీరాములు, రఘు ప్రళయకావేరి బాబు, తదితరులు పాల్గొన్నారు.

# చోరీ కేసులో ఇద్దరం అరెస్ట్




విజ్ఞాన్ దినపత్రిక కృష్ణా జిల్లా ప్రతినిధి ,ఉయ్యూరు: ఈనెల ఒకటో తేదీన స్థానికంగా జరిగిన చోరీ కేసులో నలుగురిని అరెస్ట్ చేసినట్లు పట్టణ పోలీస్ ఎస్ఐలు తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సబ్ ఇన్స్పెక్టర్లు ప్రతాపరెడ్డి, మల్లి కాసులు మాట్లాడుతూ గత నెల 24న ఫిర్యాదుదారు కుర్రా సౌభాగ్యలక్ష్మి, తన పెద్ద కుమారుని ఇంటికి ముదినేపల్లి వెళ్లి ఈ నెల 01న ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళాలు పగులగొట్టి, అల్మిరా తెరిచి నగదు, ఒక జత బంగారపు చెవి దిద్దులు, వెండి పాత్రలు, ల్యాప్‌టాప్, చేతి వాచ్ లు దొంగిలించినట్లు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన ఉయ్యూరు టౌన్ పోలీసులు సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీలు మరియు అనుమానితుల కదలికలను విశ్లేషించి మొత్తం ఐదుగురు నిందితులను గుర్తించారు. వారి బృందాలతో కలిసి ఉయ్యురులోని చెరుకు పరిశోధన కేంద్రం దగ్గర లో అదుపులోకి తీసుకుని విచారించి, వారిలో షేక్ జిలాని (22), మోటూరు. సందీప్,(26), అను వారిద్దరిని అరెస్టు చేయటం జరిగింది, పరారీలో ఉన్న మరొకరి కోసం నిఘా పెట్టడం జరిగిందని, నిందితుల వద్ద నుండి చోరీ చేసిన ఆస్తిలో కొంత భాగాన్ని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అరెస్ట్ చేసిన నిందితులను చట్టపరమైన చర్యల నిమిత్తం న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా ఇద్దరు ముద్దాయిలకు 14 రోజులపాటు రిమాండ్ విధించారని, వారిని గన్నవరం సబ్ జైలుకు తరలించడం జరిగిందని చెప్పారు. టీనేజ్ కుర్రాళ్ళ తల్లిదండ్రులు పిల్లల కదలికమైన నిరంతరం నిఘా ఉంచాలని సమాజంలో ఉన్న ప్రస్తుత పరిస్థితుల వలన బాలురు సులభంగా చెడు వ్యసనాలకు బానిసలై నేరాలకు పాల్పడుతున్నారని ఉయ్యూరు సీఐ శ్రీ టివివి రామారావు హెచ్చరించారు.ఫోటో – విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్నఎస్. ఐ లు

# అక్రమ సంబంధానికి అడ్డుగా ఉందని అత్తను హతమార్చిన కోడలు



దగదర్తి విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్: అక్రమ సంబంధానికి అడ్డుగా ఉందని అత్తను కోడలు హతమార్చిన సంఘటన దగదర్తి మండలం కొత్తపల్లి కౌరుగుంట పంచాయతీ మజర సున్నపుబట్టి గ్రామంలో శుక్రవారం రాత్రి సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు గ్రామస్తుల కథనం మేరకు సున్నపు బట్టి గ్రామానికి చెందిన మై పార్టీ మాధవి అలియాస్ పద్మ వయసు 46 టిఫిన్ అంగడి నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తుంది. ఈ క్రమంలో తన కోడలైన మైపాటి పద్మశ్రీ పరాయి వ్యక్తితో అక్రమ సంబంధం కొనసాగిస్తుందని కోడలిని వేధిస్తూ భర్త చేత కొట్టిస్తూ వుండేదని ఈక్రమంలో కుటుంబంలోగోడవలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. శుక్రవారం రాత్రి కూడా అత్త కోడలు కొడుకు మధ్య వివాదం నెలకొన్నట్లు తెలుస్తుంది. శుక్రవారం అర్ధరాత్రి షుమారు 1 గంట ప్రాంతంలో హత్య గావింపబడ్డ మైపాటి పద్మ అలియాస్ మాధవిని కోడలు ఐన మైపాటి పద్మశ్రీ ఆమె తల్లి అయిన పుచ్చలపల్లి మాధవి ఇద్దరూ కలిసి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి వేధింపులు తట్టుకోలేక పద్మశ్రీ ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. జరిగిన సమయంలో మృతురాలి కొడుకు అయిన పవన్ మద్యం మత్తులో నిద్ర వస్తలో ఉన్నట్లు తెలుస్తుంది. శనివారం ఉదయం ప్రతిరోజు ఉదయాన్నే నాలుగు గంటలకే లేచే తల్లి లేవకపోయేసరికి తల్లిని లేపే ప్రయత్నం చేయగా లేయకపోవడంతో మరణించినట్లు నిర్ధారించుకుని చుట్టుప్రక్కల వారిని పిలిచినట్లు తెలుస్తోంది. సంఘటన సమాచారం అందుకున్న వెంటనే దగదర్తి ఎస్సై జంపాని కుమార్ బిట్రగుంట ఎస్సై రామకృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహం పడి ఉన్న తీరు సంఘటనకు గల కారణాలను ఆరా తీశారు. అనంతరం సిఐ ఏ శివశంకర్ డిఎస్పి వివి రమణ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని హత్య జరిగిన తీరును పరిశీలించారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం శవప

## రేపు పవన్ కళ్యాణ్ ఇంటికి ప్రధాని మోడీ..



సాయంత్రం 4 గంటలకు పరామర్శ? అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న జనసేనానికి ప్రధాని పరామర్శ. పవన్ నివాసానికి రానున్న మెగాస్టార్ చిరంజీవి.. ప్రాధాన్యత సంతరించుకున్న భేటీ.

హైదరాబాద్ మాదాపూర్‌లో ప్రధాని పర్యటన.. భద్రత కట్టుదిట్టం.

### కావలిలో "తేజస్విని డ్రోన్స్"షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ..!

### ఆధునిక వ్యవసాయానికి డ్రోన్ టెక్నాలజీ ఎంతో అవసరం : ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!







కావలి విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ మే 9న :కావలి పట్టణంలోని ముసునూరు ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన "తేజస్విని డ్రోన్స్" షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ రిబ్బన్ కట్ చేసి షాపును ప్రారంభించారు. అనంతరం షాప్‌లో అందుబాటులో ఉంచిన ఆధునిక డ్రోన్ సాంకేతిక పరికరాలను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, నేటి ఆధునిక వ్యవసాయ రంగంలో డ్రోన్ టెక్నాలజీ ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నదని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతులకు తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో ఎరువులు, పురుగుమందులు పిచికారీ చేయడంలో డ్రోన్స్ ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయని తెలిపారు. వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పెరగడం ద్వారా రైతులకు లాభదాయకమైన ఫలితాలు అందుతాయని అన్నారు.తేజస్విని డ్రోన్స్" సంస్థ రైతులకు నాణ్యమైన సేవలు అందిస్తూ, వ్యవసాయాభివృద్ధికి తోడ్పడాలని, దినదినాభివృద్ధి చెందుతూ మరెన్నో ప్రాంతాలకు తన సేవలను విస్తరించాలని ఆకాంక్షించారు. యువత సాంకేతిక రంగంలో ముందుకు వచ్చి ఇలాంటి వినూత్న వ్యాపారాలను ప్రారంభించడం అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు.

# మాతృ దినోత్సవ శుభాకాంక్షలు.



విజ్ఞాన్ దినపత్రిక,మణికుమార్ పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం: నా జీవితాన్ని ప్రేమ, వెచ్చదనం మరియు అంతులేని సంరక్షణతో నింపుతుంది. మీరు నా గొప్ప ఆశీర్వాదం.శాంతి, ఆనందం మరియు మీరు నిజంగా అర్హులైన ప్రేమతో నిండిన అందమైన మదర్స్ డేని కోరుకుంటున్నాను.నా మొదటి గురువు, బెస్ట్ ఫ్రెండ్ మరియు ఎప్పటికీ గైడ్‌కి మాతృ దినోత్సవ శుభాకాంక్షలు. మీ వల్ల జీవితం తేలికగా అనిపిస్తుంది.ప్రతి సంవత్సరం మే రెండవ ఆదివారం నాడు జరుపుకుంటారు, మన జీవితాలను తీర్చిదిద్దే తల్లులు మరియు మాతృమూర్తి ప్రేమ, శక్తి మరియు త్యాగాలను గౌరవించే ప్రత్యేక సందర్భం. ఏ ఒక్క రోజు వారు చేసే ప్రతి పనిని నిజంగా ప్రతిబింబించలేనప్పటికీ, కృతజ్ఞత మరియు ప్రేమతో వారిని చేయడానికి, అభినందించడానికి సంతోషం.

## అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం గోకివాడ గ్రామంలో శ్రీలోవతల్లి అమ్మవారి పండగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్



రాంబిల్లి మండలం విజ్ఞాన పత్రిక రిపోర్టర్ కోట్నీ బాబురావు : అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం గోకివాడ గ్రామంలో రెండు సంవత్సరములకు ఒకసారి జరిగే శ్రీలోవతల్లి అమ్మవారి పండుగ మే 19 న సందర్భంగా గ్రామంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం జరిగింది ఈరోజు దిమిలి బ్యాంక్ పిఎసిఎస్ అధ్యక్షులు పోట్నూరు శివశంకర్ రిబ్బను కత్తిరించి ఆటలను ప్రారంభించడం జరిగింది ముందుగా క్రీడాకారులను పరిచయం చేసి బ్యాటింగ్ చేసి ఆటలను ప్రారంభించడం జరిగింది ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుండి సుమారుగా 30 టీంలు పాల్గొనడం జరుగుతుంది ఈ పోటీలో విజేతలకు మొదటి బహుమతి 20వేల రూపాయలు పోట్నూరు శివశంకర్ ద్వితీయ బహుమతి 10 వేల రూపాయిలు బల్లా అప్పలనాయుడు తృతీయ బహుమతి 6వేల రూపాయలు పందల అప్పారావు కుమారులు నాలుగవ బహుమతి 5000 వేల రూపాయలు మాజీ సర్పంచ్ నీరు కొండ శారదవెంకట సూర్యనారాయణ ఐదో బహుమతి ద్వారపురెడ్డి నానాజీ ఇవ్వడానికి ప్రకటించడం జరిగింది ఈ కార్యక్రమంలో ద్వారపరెడ్డి గోవిందరావు సిరిసపల్లి రామారావు టోర్నమెంట్ నిర్వాహకులు నడిపిల్లి శ్రీను పోట్నూరు శ్రీను జనపాల శివ ఎస్ శ్రీను వారి ఆధ్వర్యంలో క్రీడాకారులకు అన్ని సౌకర్యములు ఏర్పాటు చేసి పోటీలు సక్రమంగా నిర్వహించడానికి కృషి చేస్తున్నారు

## అభయాంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్







కలిగిరి విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ మే 9న : కలిగిరి మండల కేంద్రములోని ఎమ్మార్వో ఆఫీస్ సెంటర్ నందు అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామివారి మృత్తిక విగ్రహ మరియు శిలా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడగా, వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ జరిగిన పూజా కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ స్వామివారిని దర్శించుకొని రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ఆలయాలు ప్రతీకలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అభయాంజనేయ స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## పదవ తరగతిలో 585 మార్కులు సాధించిన వినుకొండ శివప్రతాప్‌ను అభినందించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్





కొండాపురం విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ మే 9న: కొండాపురం మండలం, కొమ్మి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రతిభావంతుడు వినుకొండ శివప్రతాప్ ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో విశేష ప్రతిభ కనబరిచి 600 మార్కులకు గాను 585 మార్కులు సాధించి గ్రామానికి, పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. తన కృషి, పట్టుదల, క్రమశిక్షణతో అద్భుత విజయాన్ని అందుకున్న శివప్రతాప్‌ను ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు.ఈ సందర్భంగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ శివప్రతాప్ స్వగృహానికి వెళ్లి విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా, ఈ విజయానికి కారణమైన ఉపాధ్యాయులను సైతం శాలువాలతో ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా పట్టుదలతో చదివితే అత్యున్నత ఫలితాలు సాధించగలరని శివప్రతాప్ నిరూపించాడని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# నెల్లూరు మధుర స్వరం ఆగిపోయింది!



నెల్లూరులో మధుర గాయనిగా గుర్తింపు పొంది వేలాది ఆర్కెస్ట్రా విభావరిలలో సినిమా పాటలతో అలరి ంచిన నెల్లూరు భాగ్యలక్ష్మి ఇకలేరు! మైదుకూరులో సంగీత విభావరి ముగించుకుని తిరు గు ప్రయాణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే కనుమూశారు. ఆమె వయసు 44 సంవత్సరాలు. ఆమెతో పాటు ప్రయాణిస్తున్న కామాక్షి (56) కూడా స్పాట్ లోనే చనిపోయారు. ఆత్మకూరు మండలం వాసిలి దగ్గర వారు ప్రయాణిస్తున్న కారు బోల్తా పడింది. సింగిల్ రోడ్డులో అడ్డంగా వస్తున్న గేదె, ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి రోడ్డు దిగి పొలాల్లోకి కారు దూసుకు పోయినట్లు పోలీసులు చెబుతున్న సమాచారం. అందరితో కలివిడిగా వుంటూ చక్కని సంగీత విభావరిలు నిర్వహిస్తూ ఎప్పుడు బిజీ సింగర్ గా పేరు తెచ్చుకున్న భాగ్యలక్ష్మి ఇలా రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వార్త సంగీత ప్రియులను కలచి వేస్తోంది! ఆవేదనలో మునిగిపోయారు! అదే కారులో ప్రయాణిస్తున్న కొందరు ఆర్కెస్ట్రా కళాకారులు కొద్దిపాటి దెబ్బలతో సురక్షితంగా బయటపడినట్లు సమాచారం.

# కావలి కి చేరుకున్న గురుదేవ్ స్వామీజీ

### స్వామి జి ఆశీషులు పొందిన డా.పాదర్తి,రామకృష్ణ,వెంటేశ్వర్లు ,పలువురు





కావలి, విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్: నిత్యాన్నదాన ప్రభువు, అఖండ జ్యోతి ప్రదాత, పూజ్యశ్రీ హిమాలయ గురుదేవులు అయిన గురుదేవ్ స్వామీజీ నేడు కావలికి చేరుకొన్నారు. వారు హిమాలయ పర్వతాలలో నిరంతరం తపస్సులో నిమగ్నమై ఉండేవారు. వారి పరమ గురువుల ఆదేశానుసారం భూగర్భ జలాలు పెంచి, ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడం కొరకు గాను దక్షిణ భారతదేశ యాత్రకు 1989వ సంవత్సరం శ్రీకారం చుట్టారు.హిమాలయాల నుండి పాదయాత్రతో బయలుదేరి కేరళలోని అనంత పద్మనాభ స్వామి గుడికి చేరుకున్నారు.అక్కడి నుండి తమిళనాడు, కర్ణాటక,తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ లలో పాదయాత్రతో పర్యటిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.వాటిలో భాగంగా:గురూజీ నిర్వహించిన విశిష్ట కార్యాలు:1. 7,002 హోమాలు2. 152 కోట్ల మందికి అన్నప్రసాదం3. 27,856 మందికి సంతాన ప్రాప్తి4. 31,385 స్వయంభూ దేవాలయాల శుద్ధి5. 6,970 కి.మీ. భూభాగం హోమాల ద్వారా శుద్ధి6. 63 దేవాలయాల భూమి ప్రక్షాళన చేసి ప్రజలలోకి అందించటం7. దేశవ్యాప్తంగా శైవ, శక్తి, వైష్ణవ క్షేత్రాల శుద్ధి (పంచారామ, జ్యోతిర్లింగ, శక్తిపీఠ, నారాయణ క్షేత్రాలు, బ్రహ్మ ఆలయాలు మొదలైనవి)8. భూగర్భ జలాల పెంపు (తిరుపతి, కర్నూలు, వినుకొండ ప్రాంతాల్లో వర్షాభివృద్ధి)9. మధ్యాహ్న భోజనం, నోటుబుక్స్, గేమ్ కిట్లు విద్యార్థులకు10. గోసంరక్షణ -- సుమారు 300 గోవుల నిరంతర సంరక్షణమొత్తం 1600కిపైగా ప్రజా సేవా కార్యక్రమాలు.అలగే మహాశివరాత్రి, దశరా నవరాత్రులు, అఖండ జ్యోతి, గురుపౌర్ణమి, దత్త జయంతి, అనఘాదేవి వ్రతం, వరలక్ష్మి వ్రతం, కార్తీక మాస విశేష పూజలు, హనుమాన్ జయంతి ఇలా ఎన్నో పర్వదిన ఉత్సవాలను కనీ విని ఎరుగని రీతిలో నిర్వహించి భక్తులను భక్తి పారవశ్యంలో మునిగేటట్లు చేశారు.గురుదేవులు 10 జూలై 2025 తేదీన సంపూర్ణ పాదయాత్ర ప్రారంభించారు.జూలై నెలలో ప్రారంభమైన ఈ పాదయాత్రలో గురుదేవులు మొదట గుజరాత్‌లోని గిర్నార్‌కు చేరుకుని, అక్కడి నుండి కాశీకి ప్రయాణించారు. ప్రస్తుతం రామేశ్వరం వైపు పాదయాత్ర కొనసాగుతోంది.ఇప్పటివరకు సుమారు 5800 కిలోమీటర్ల పాదయాత్ర విజయవంతంగా పూర్తయింది. రామేశ్వరం నుండి తిరిగి కాశీ వరకు పాదయాత్ర కొనసాగనుంది.అందులో భాగంగా....నేడు కావలికి విచ్చేసారు.పూజ్యశ్రీ హిమాలయ గురుదేవులు దక్షిణ భారతదేశ మహాపాదయాత్ర లో భాగంగా ఈరోజు ఉదయం కావలి కి చేరుకున్నారు.పూజ్యశ్రీ హిమాలయ గురుదేవ్ 212 రోజు మహా పాదయాత్ర ఈరోజు తెల్లవారుజామున కావలికి చేరుకొన్నారు.గురువు ను ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్ చుచనలు మీరకు డా.పాదర్తి నాగరాజు,ఒరుగంటి రామకృష్ణ, పోలు వెంకటేశ్వర్లు,మరియు బీజేపీ ,ఆర్ యస్ యస్ ప్రతినిధులు పాల్గొని స్వామీజీ ఆశీస్సులు పొందారు.వారు మాట్లాడుతూ...ఈ మహోన్నత పాదయాత్ర ద్వారా గురుదేవులు మనకు ప్రకృతి పరిరక్షణ, నీటి సంరక్షణ, సమాజ సేవ మరియు ఆధ్యాత్మిక చైతన్యం ఎంత ముఖ్యమో తెలియజేసారు.కావున ప్రజలందరూ ఈ దివ్య కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని గురువుగారి ఆశీస్సులు

# సహకార శాఖలో పారదర్శకంగా ప్రమోషన్లు, పోస్టింగులు

**– ఉద్యోగులకు సమయానికి పదోన్నతులు**

**– వారి ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**– వ్యవసాయ,సహకార శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



అమరావతి, మే 9: సహకార శాఖలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 100 మంది వివిధ కేడర్ల ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా, ఏపీ కో-ఆపరేటివ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టి.వి. ఫణి పేర్రాజు నేతృత్వంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, పదోన్నతులు పొందిన ఉద్యోగులు విజయవాడలో వ్యవసాయ, సహకార శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఆదేశాల మేరకు పదోన్నతులు త్వరితగతిన మంజూరు చేయడమే కాకుండా, పూర్తిస్థాయి పారదర్శకతతో పోస్టింగ్ ఆర్డర్లు జారీ చేసినందుకు ఏపీ కో-ఆపరేటివ్ సర్వీసెస్ అసోసియేషన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపింది. ప్రమోషన్లు పొందిన ఉద్యోగుల అభ్యర్థన మేరకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కేక్ కట్ చేసి ఉద్యోగులతో ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఉద్యోగులకు సకాలంలో పదోన్నతులు కల్పించడమే కాకుండా, అవినీతికి ఆస్కారం లేకుండా పూర్తిస్థాయి పారదర్శకతతో పోస్టింగులు ఇవ్వడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఉద్యోగులు సానుకూల వాతావరణంలో పనిచేసేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని, వారి హక్కులు, ప్రయోజనాల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. అలాగే సహకార శాఖలో వివిధ కేడర్ల ఉద్యోగులకు జారీ చేసిన ప్రమోషన్లలో 100 శాతం పారదర్శకత పాటించామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ కో-ఆపరేటివ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టి.వి. ఫణి పేర్రాజు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండేళ్లలో సహకార శాఖలో వివిధ కేడర్లలో దాదాపు 350కు పైగా ప్రమోషన్లు కల్పించబడినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికతో ప్రమోషన్ ప్రక్రియ అమలు చేయడం వల్ల ఈ ప్రక్రియ వేగవంతమైందన్నారు. అలాగే మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఇచ్చిన ఆదేశాలతో ప్రమోషన్లు, పోస్టింగులు అత్యంత పారదర్శకంగా అమలయ్యాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ కో-ఆపరేటివ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి జీసీబీవీ కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు డి. విజయ్ కుమార్, పి. రాజశేఖర్, కృష్ణా జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి జి. సందీప్, సహ అధ్యక్షుడు యు. రమేష్, ఏలూరు జిల్లా అధ్యక్షుడు వై. యేసు కుమార్, గుంటూరు జిల్లా కార్యదర్శి ఎస్. భావనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోహిణి కార్తె ప్రారంభం ఎప్పుడు .. ఈ రోజులు చాలా ప్రమాదకరం.. తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే..!"




తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. మేనెల రెండో వారంలోనే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండటంతో జనం విలవిలలాడుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు పలు ప్రాంతాల్లో 45 నుంచి 46 డిగ్రీల మార్కును తాకడం భయాందోళన కలిగిస్తోంది.ఇప్పుడే ఇలాఉంటే రోళ్లు బద్దలయ్యే రోహిణి కార్తె పేరు వింటేనే జనాలు బెంబేలెత్తుతున్నారు.ఈ ఏడాది (2026) రోహిణి కార్తె ఎప్పుడు ప్రారంభమవుతుంది.. ఎప్పుడు ముగుస్తుంది .. ఆ సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. మొదలగు విషయాలను ఈ స్టోరీలో తెలుసుకుందాం.రోహిణి కార్తెలో ఎండలకు రోళ్లు పగిలిపోతాయ్ అని తీవ్రత ఎలా ఉంటుందో చెబుతారు. ఈ సమయంలో వేడిగాలులు, తీవ్రమైన ఎండలు, ఉక్కపోత, అగ్నిప్రమాదాలు భయపెడతాయ్. ఈ సమయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.రోహిణి కార్తే వచ్చిందంటే . అంటే వామ్మో రోహిణి కార్తెలో ఎండలకు రోళ్లు, రోకళ్లు పగిలే ఎండలు ఉంటాయి అనే నానుడి మనలో మెదలాడుతూ ఉంటుంది. ఈ ఏడాది ( 2026) మే 25 నుంచి జూన్ 2 వరకు ఉంటుంది. రోహిణి కార్తె ఫలితంగా ఈ పక్షం రోజులు అధిక వేడి గాలులు , ఎండ తీవ్రతలు , అగ్ని ప్రమాదాలు , ఉక్కపోతలు ఉంటాయి.జ్యేష్ఠ మాసం శుక్ల పక్షంలో, సూర్యుడు రోహిణి నక్షత్రంలోకి ) ప్రవేశించినప్పుడు, ఆ క్షణం నుంటి తదుపరి పది నక్షత్రాల వరకు తీవ్రమైన వేడి గాలులు వీస్తాయి. మామూలుగా ఉండే ఎండల వేడినే తట్టుకోలేమంటే ఎండాకాలంలో చివరి కార్తె అయిన రోహిణిలో ఎండలు దద్దరిల్లుతాయి.ఉదయం 9 గంటల నుంచే ఎండ తీవ్రత మొదలై, మధ్యాహ్నం అయ్యేసరికి నిప్పుల కొలిమిని తలపిస్తోంది. వేడి గాలుల (వడగాల్పుల) ప్రభావంతో ప్రజలు మధ్యాహ్నం వేళ బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ప్రధాన రహదారులన్నీ జనసంచారం లేక కర్ఫ్యూను తలపిస్తున్నాయి. ఉక్కపోత.. ఎండ తీవ్రతతో పలు ప్రాంతాల్లో మరిన్ని ప్రాంతాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు మధ్యాహ్నం వేళ బయటకు రావొద్దని వైద్యులు సూచిస్తున్నారు. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండేలా ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని కోరుతున్నారు.రోహిణి కార్తెలో చేయాల్సిన పనులు ఇవే..!ఎండ తీవ్రతకు శరీరం అలసిపోతుంది. కావునా ఆరోగ్య రీత్య తగు శ్రద్దలు తీసుకోవాలి. ఎక్కువగా మట్టికుండ నీళ్ళు త్రాగడం , మజ్జిగ , పండ్ల రసాలు , కొబ్బరినీళ్ళ , నిమ్మరసం , రాగి జావ , ఫలుదా లాంటివి ఎక్కువగా త్రాగడం వలన ఆరోగ్యానికి అనుకూలంగా ఉంటుంది... కొంత ఉపశమనం లభిస్తుంది. మసాలాకు సంబంధించిన ఆహార పదార్థాలు , వేపుళ్ళు , పచ్చళ్ళు , ఎక్కువ ఆయిల్ ఫుడ్ కలిగిన ఆహార పదార్థాలు తినకూడదు.పశు , పక్ష్యాదులకు త్రాగడానికి మీరు నివసించే చోట వాటికి నీళ్ళను ఏర్పాటు చేయండి. బాటసారులు ఎవరైనా సరే వాళ్ళు అడగక పోయిన వాళ్ళ దాహాన్ని తీర్చేందుకు వారికి త్రాగడానికి చల్లటి నీళ్ళను అందివ్వండి.ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలినీళ్ళ సౌకర్యం ఉన్నవారు తప్పకుండా రెండు పూటల స్నానం చేయండి.కాటన్ దుస్తులు వాడండి.తెల్లని రంగు కల్గినవి , తేలిక రంగులు గల కాటన్ బట్టలు ధరిస్తే ఉష్ణ తాపం నుండి ఉపశమనం లభిస్తుంది.ఉష్ణోగ్రత తీవ్రతను బట్టి చిన్నపిల్లలను తడి గుడ్డతో తుడిచి బట్టలు మార్చండి.

## పొదలకూరు పోలీస్ స్టేషన్ వద్ద బైఠాయించిన కాకాణిలివిజ్ఞాన్ దినపత్రిక పొదలకూరు రిపోర్టర్



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై పొదలకూరు పోలీసులు దురుసు ప్రవర్తనకు నిరసనగా పొదలకూరు పోలీస్ స్టేషన్ ఎదురుగా మాజీ మంత్రి వైసిపి జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి బైఠాయించారు.అధికార పార్టీ సూచనలతో ఇప్పటికే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలను వేధిస్తున్నారని ఈ సందర్భంగా కాకాని గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. వీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమన్నారు. ఆందోళన చేస్తున్న కాకాని వద్దకు డిఎస్పీ తో పాటు పలువురు సిఐలు అక్కడికి చేరుకొని



సమస్యను అడిగి తెలుసుకున్నారు. వాటిని తప్పకుండా పరిష్కరిస్తామని ఆందోళన విరమించాలని కోరారు. అనంతరం కాకాని గోవర్ధన్ రెడ్డి పోలీసులు ఇచ్చిన హామీతో ఆందోళన విరమించారు

## మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన రెడ్డి 12వ వర్ధంతి వేడుకలు,



ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్



కుమార్ రెడ్డి విజ్ఞాన్ దినపత్రిక టౌన్ రిపోర్టర్ నెల్లూరు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్ లో మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన రెడ్డి 12వ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేదురుమల్లి చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బాల సుధాకర్, ప్రధాన కార్యదర్శి కే సంజయ్ కుమార్ పాల్గొన్నారు

Printed by: komalagunta Nageswara Rao D.NO.16-256/3,UP Stair,Near Hanuman Temple, sankaraiah Buildings,Rayaji street, Nellore, sri potti sriramulu Nellore Dist. ANDHRAPRADESH PiNNo-524001, Published by : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Owned by : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Printed at : Deepak roshan Graphics Digital&Mutt colour printers, D.NO.16-256/3,UP Stair,Near Hanuman Temple, sankaraiah Buildings,Rayaji street, Nellore, sri potti sriramulu Nellore Dist. ANDHRAPRADESH PiNNo-524001, published at :D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District,
Editor : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District,